01ATP27F_01ATP27F.qxd 27-11-2024 PM 11:28 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 28 నవంబర్ 2024 | పేజీలు : 04


# వరికి గిట్టుబాటు ధరలేక అన్నదాతలు విలవిల

- ధరలు లేక కళ్ళాల్లోనే ధాన్యం.
- ఆందోళనలో హెచ్చెల్సీ ఆయకట్టు రైతులు.
- ప్రభుత్వం వెంటనే గిట్టుబాటు ధరలతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.
- గత ఏడాది సోనా ధాన్యం రూ.3వేలు పై చిలుకు ఉండగా ఈ ఏడాదికి రూ.2వేలకు మించి లేదంటున్న రైతన్నలు.
- ముఖ్యమంత్రి గారూ 30న బొమ్మనహాళ్ పర్యటనలో రైతుల సమస్యలు పరిష్కరించరూ





ధాన్యంను కోతలు కోస్తున్న దృశ్యం., గిట్టుబాటు ధర లేకపోవడంతో కళల్లోనే నిలువ ఉంచిన ధాన్యం

**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా పరిధిలోని తుంగభద్ర హైలెవెల్ కెనాల్ సబ్ డివిజన్ పరిధిలో సుమారుగా 35వేల ఎకరాల ఆయకట్టు భూముల్లో వరి సాగు చేశారు. ఆరంభంలో తుంగభద్ర జలాషయం గేటు తెగిపోవడంతో ఆందోళన చెందిన ఆయకట్టు రైతులు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం చొరవతో సకాలంలో గేటు అమర్చి తగిన చర్యలు తీసుకుని వెంటనే పంటలకు సంక్రమంగా ప్రభుత్వం నీరు అందించగలిగిందన్నారు. ప్రస్తుతం పంటలు పూర్తి అయి కోతలు ప్రారంభమైయ్యాయి. కోతలు ప్రారంభమైన తర్వాత రైతు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర లేకపోవడం ధరలు ఊహించని రీతిలో పథనవ్వడంతో హెచ్చెల్సీ ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది సోనా ధాన్యంకు క్వింటాళ్లకు రూ.3,200ధర ఫలకగా ప్రస్తుతం సోనా ధాన్యంకు రూ.2వేలు ధర ఫలుకుతోందని, అలాగే 10 10 రకం ధాన్యంకు గత ఏడాది రూ.2,700ధర ఫలకగా ఈ ఏడాది రూ.1500 నుండి రూ.1800ధర ఫలకడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధరలు ఇలాగే కొనసాగితే రైతులకు పెట్టుబడులు కూడా రావని వాపోతున్నారు. ప్రభుత్వం ఆయకట్టు రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని కణేకల్లు హెచ్చెల్సీ సబ్ డివిజన్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటుచేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

### ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం. మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి



ఆయకట్టు పరిధిలో రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన వరి ధాన్యాంకు మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం చాలా దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. వెంటనే రైతులకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

### మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలి
### - రైతు జోగి నవీన్‌రెడ్డి.



ప్రభుత్వం వెంటనే రైతుకు తగినంత మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యంను కొనుగోలు చేయాలని కోరారు.

### పెట్టుబడులు కూడా రావు
### - రైతు ఆనంద్



గత ఏడాది క్వింటాళ్ల సోనా రూ.3,200ధర ఫలుకగా ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వరి సాగు చేశాను. ప్రస్తుతం ధర చూస్తే రూ. 2వేలకు మించి లేదు. ఇలా అయితే పెట్టుబడులు కూడా రావడం గగనమే.

# రెండున్నర ఏళ్లలో బైరవాని ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొస్తా

- కళ్యాణ దుర్గం ప్రజల రుణం తీర్చుకుంటా
- కష్టపడ్డ కార్యకర్తలకు అండగా నిలబడతా
- మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చౌదరి ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారు
- ఆ కుటుంబానికి రెండు పదవులు ఇచ్చినా ద్రోహం చేశారు
- అధినేత చంద్రబాబుపైనే ఉమామహేశ్వర నాయుడు విమర్శలు చేశారు.
- డిసెంబర్ 13,14 తేదీల్లో జాబ్ మేళా.
- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెల్లడి

**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో**

కళ్యాణ్ దుర్గం ప్రజల రుణం తీర్చుకోలేనిది. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ కళ్యాణ్ దుర్గం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా. రైతుల కళ్ళల్లో వెలుగులు నింపే సాగునీటి ప్రాజెక్ట బైరవాని తిప్ప ప్రాజెక్ట తీసుకొస్తా. అధ్వానంగా ఉన్న రహదారుల అభివృద్ధికి, మంచినీటి సమస్య పరిష్కారానికి, హాస్పిటల్స్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతానని, దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ వస్తానని ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గురువారం ప్రభాతవార్త ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు వెల్లడించారు. శాసనసభ ఎన్నికలకు ముందు కళ్యాణ్ దుర్గం నుంచి తాను బరిలో దిగితే బాగుంటుందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని ప్రజల ఆశిస్తూ వచ్చారు. గతంలో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గుర్తు చేసుకుంటూ నా అభ్యర్థి త్వం పట్ల నియోజకవర్గ ప్రజలు మొగ్గు చూపుతో వచ్చారు. అయితే కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు అప్పటి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఉమామహేశ్వర్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి టికెట్ కోసం పోటీపడ్డారు. పార్టీకి నష్టం కలిగించే విధంగా గ్రూప్ తగాదాలు తారస్థాయికి చేరాయి. అందుకే పార్టీ అధిష్టాన వర్గం వాళ్లకి టికెట్ ఇవ్వకుండా నాకు టిడిపి టికెట్ ఇచ్చి ఎన్నికల బరిలో దింపిందని ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు వెల్లడించారు. టికెట్ వచ్చిన తర్వాతే కళ్యాణ్ దుర్గం లో ప్రజా వేదిక ఏర్పాటు చేసి నియోజకవర్గంలో ప్రజల ముందుకెళ్లే బ్రహ్మారథం పట్టారన్నారు. నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓటర్లు అధికమన్నారు. నియోజకవర్గ ఓటర్లలో లక్ష 60 వేల మంది బడుగు బలహీన వర్గాలేనని, అందులో కురుబ, వాల్మీకులు, యాదవులు , ఇతర బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీలు ఎక్కువగా ఉన్నారు. ఎన్నికల్లో ఆయా వర్గాలు తమకు అండగా నిలబడ్డాయన్నారు. ఇద్దరు నియోజకవర్గ ముఖ్య నాయకులు పార్టీకి ద్రోహం చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మండల స్థాయి నాయకులు



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారని , గత ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో అత్యధిక మెజార్టీ వచ్చిన ఎమ్మెల్యేల్లో నాకు రెండు స్థానం అని , పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటారని ఎమ్మెల్యే సురేంద్రబాబు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు డిప్యూటీ సిఎం పవణ్ కళా ్యణ్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక కృషిచేస్తానని కూటమిలోని టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన తెలిపారు.

### మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చౌదరి వ్యతిరేకంగా పనిచేశారు :

మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయి చౌదరి కి టిడిపి అధిష్టాన వర్గం ఎంతో గుర్తింపు ఇచ్చినప్పటికీ గత ఎన్నికల్లో తన ఓటమికి ప్రయత్నించాడని, పార్టీకి ద్రోహం చేశాడని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పనిచేసిన హనుమంతరావు చౌదరి కుటుంబానికి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి, పార్టీ అధికార ప్రతినిధి పదవులు ఇచ్చి పార్టీ గుర్తింపు ఇచ్చింది. అయినా గత ఎన్నికల్లో తన గెలుపుకు పని చేయలేదని, ఎన్నికల్లో పనిచేయాలని పార్టీ అధిష్టాన వర్గం నేరుగా చెప్పినప్పటికీ పెడచెవిన పెట్టారన్నారు. టికెట్ వచ్చాక నేనే స్వయంగా మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చౌదరి ఇంటికెళ్లి ఆశీర్వాదం తీసుకోవాలని ప్రయత్నం చేశాను. తన కొడుకు మారుతి చౌదరితో మాట్లాడి చెబుతా అన్నారు. అయితే ఎన్నికల్లో మాత్రం హనుమంతరావు చౌదరి కుటుంబం అనుకూలంగా పనిచేయకపోగా వ్యతిరేకంగా పనిచేశారని ఆయన విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి కుటుంబం వ్యవహరించిన తీరును పార్టీ అధినేత ,సీఎం చంద్రబాబు నాయుడు యువ నాయకుడు లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లారని , పార్టీ అధిష్ఠానవర్గం ఏ నిర్ణయం తీసుకున్నా శిరసావహిస్తానని చెప్పారు. ఎన్నికల ముందు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ఉమామహేశ్వర్ నాయుడు కూడా పార్టీకి ద్రోహం చేసి వేరే పార్టీకి వెళ్లిపోయాడని, టిడిపి అధినేత సీఎం చంద్రబాబు నాయుడు పై ఎన్నో విమర్శలు చేశాడని ఆయన గుర్తు చేశారు. పార్టీ నుంచి బయటికి వెళ్లిపోయిన వారిపై ఇక ఏం మాట్లాడతామన్నారు. నాకంటే ముందు కళ్యాణ్ దుర్గం వైసిపి ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ గురించి నియోజకవర్గంలో కథలు కథలుగా చెబుతుంటారు. నియోజకవర్గ అభివృద్ధికి ఏమి చేయకపోగా సొంత పార్టీ కార్యకర్తలను, నాయకులు కూడా ఇబ్బందులు గురి చేసింది. వైసీపీ ప్రభుత్వంలో ఎంపీగా పనిచేసిన రంగయ్య ప్రత్యేకంగా కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని, అందుకే ఎన్నికల్లో దారుణంగా ఓడించారన్నారు. గత ఎన్నికల్లో టిడిపి కార్యకర్తలు, నాయకులు కష్టపడి నా విజయం కోసం పనిచేశారని, వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఎమ్మెల్యే సురేంద్రబాబు వెల్లడించారు. నియోజకవర్గంలో ఆసుపత్రులు, రహదారులు, మంచినీటి పథకాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తా. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నిరుద్యోగులకు అండగా నిలబడి 1200 మందికి డీఎస్సీ కోచింగ్ ఇప్పించాలని అందులో 800 మంది క్వాలిఫై అయ్యారని, ఇది చాలా ఆనందాన్నిచ్చిందని ఆయన వెల్లడించారు. కళ్యాణ్ దుర్గం లో ఒక పెద్ద పార్కును అభివృద్ధి చేస్తున్నానని, డంపింగ్ యార్డ్, వీధిలైట్ల , తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని ఆయన వెల్లడించారు. డిసెంబర్ 13, 14 తేదీల్లో నిరుద్యోగుల కోసం కళ్యాణ్ దుర్గం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు..

# పేపర్ బ్యాలెట్ విధానాన్ని పునఃప్రవేశపెట్టాలని దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని కొట్టేసిన సుప్రీంకోర్టు

- జిల్లాకు ఉత్తర్వులు అందాయి
- కోర్టు తీర్పు సారాంశాన్ని వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 27 ప్రభాతవార్త** భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని పునఃప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసినట్లు జిల్లా కేంద్రానికి ఉత్తర్వులు అందాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఈవిఎం ట్యాంపరింగ్‌పై పిటిషనర్ డాక్టర్ కెఎ పాల్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందన్నారు. పిటిషన్‌ను తిరస్కరించిన సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసిందని, ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవిఎంల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందన్నారు. పిటిషనర్ వాదనల్లో ఎలాంటి మెరిట్‌ను కనుగొనలేదని, ఎన్నికట్లో ఈవిఎంల వ్యవస్థతో రాజకీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పిబి వరాలేలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు.

# 30 వేల సూర్య ఘర్ యోజన కనెక్షన్లు లక్ష్యం

- మోడల్ గా సోమందేపల్లి, గుడిబండ -ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపతి

**హిందూపురం నవంబర్ 27 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం 100 శాతం అమలు చేయాలన్న లక్ష్యంతో సోమందేపల్లి, గుడిబండ గ్రామాలను మోడల్‌గా ఎంపిక చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు హిందూపురం డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపతి బుధవారం వెల్లడించారు. సౌర విద్యుత్ ను ప్రజలే ఉత్పత్తి చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీలైనంత తక్కువ ఖర్చుతో బ్యాంకర్ల సబ్సిడీతో అందించడం జరుగుతోందని అన్నారు. ఇందులో భాగంగా హిందూపురం డివిజన్ లో 30 వేల ఇండ్లకు రూఫ్ టాప్ సౌర విద్యుత్ యూనిట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కనీసం 10 చదరాల విస్తీర్ణం నుంచి 100 చదరాల విస్తీర్ణం వరకు రూఫ్ టాప్ కలిగిన వినియోగదారులు ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందన్నారు. రూఫ్ టాప్ లో ఒక కిలో వాట్ సామర్థం ఏర్పాటు చేసుకుంటే ప్రతి నెల 120 యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చని దీని ద్వారా ఏడాదికి రూ. 8 వేలు ఆదా అవుతుందని చెప్పారు. ప్రజల్లో ఈ పథకాన్ని విస్తృత అవగాహన కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వాల కృషి చేస్తున్నాయని అన్నారు. తొలుత విద్యుత్ శాఖ ఉద్యోగులు వీలైనంత ఎక్కువమంది సోలార్ రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. కాగా సోమందేపల్లి తో పాటు మారుమూల గ్రామం గుండుమలలో ఆయా ప్రాంత ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రతి ఇంటికి సోలార్ రూఫ్ టాప్ యూనిట్లు ఇచ్చేలా కృషి చేస్తున్నామన్నారు.




వివరాలు వెల్లడిస్తున్న ఇఇ భూపతి




# పాఠశాల విద్యలో మార్పులు తీసుకొస్తున్నాం

- ఇక ఫలితాలు బాగుండాలి - విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు చెప్పాలి
- నాణ్యమైన విద్యను అందించాలి - విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త**

పాఠశాల విద్యలో సమూల మార్పులు తీసుకొస్తున్నామని ఏపి రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం నగర శివారు ఎరా ఇంటర్నేషనల్ స్కూల్లో ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్న లీడర్ షిప్ ట్రెనింగ్ ప్రోగ్రామ్‌ను ప్రిన్సిపల్ సెక్రెటరీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ...పాఠశాల విద్యలో ఫలితాలు బాగుండాలని, విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు చెప్పాలన్నారు. మన వద్ద ఉత్తమ ఉపాధ్యాయులు,, ఉత్తమ విద్యార్థులు, ఉత్తమ మౌళిక సదుపాయాలు ఉన్నాయని, మంచి పాఠశాలలు ఉన్నాయని, టీచర్ల కొరతలేదని, అయితే ఫలితాలు ఎందుకు తక్కువగా వస్తున్నాయో ప్రతి ఒక్కరు ఆలోచించాలని, ఇందులో నాణ్యత కొరత ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. మంచి ఫలితాల కోసం శిక్షణ అనేది ఎంతో ముఖ్యమన్నారు. కేంద్రం శిక్షణ కార్యక్రమాలను ఖచ్చితంగా చేయాలని చెప్పడం జరిగిందని, ప్రభుత్వ క్షణ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. మార్పు తీసుకురావడంలో భాగంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో 46 యాప్‌లు ఉండగా, వాటన్నిటిని కలిసి ఒకటి, రెండు యాప్‌లను చేస్తున్నామని, వాటిలోనే అన్ని అంశాలు వచ్చేలా చూస్తున్నామన్నారు. ఎంఈవోలు, హెచ్ఎంలు ముఖ్యంగా మూడు విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవి లర్నింగ్ అవుట్ కం బాగుండాలని, తాను, జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అందరూ అడగబోయేది ఫలితాల గురించేనని, చివరికి మంచి ఫలితాలు రావడం ముఖ్యమన్నారు. పాఠశాల విద్యకు అత్యవసర చికిత్స చేయాల్సిన అవసరం ఉందని, పాఠశాలలో ఫలితాలు రాకపోవడానికి నాయకత్వ లోపం కారణమని, నాయకత్వ లోపం ఉండకుండా చూసుకోవాలన్నారు. పాఠశాల విద్యలో మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అందరూ ప్రయత్నిస్తున్నామన్నారు. పిల్లల్లో కూడా మార్పు తీసుకురావచ్చని, ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, ఎంఈవోలు చేయాల్సింది నాయకత్వాన్ని అందించాల్సి ఉందన్నారు. ఉపాధ్యాయులు తరగతులకు పాఠాలు చెబుతున్నారని, పిల్లలకు చెప్పడం లేదని, వారికి అర్థమయ్యేలా పాఠాలు బోధించాలన్నారు. ట్యాబ్‌ల వల్ల మంచి జరగడం లేదని హెచ్ఎంలు, ఎంఈవోలు, చెప్పగా...చిన్న పిల్లలకు చెడు ఆలోచనలు వస్తే సమాజానికి, దేశానికి ప్రమాదమని, ట్యాబ్స్ పై చర్చిస్తామన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులను ఉపాధ్యాయులంతా తమ సొంత పిల్లలుగా భావించాలని, ఒక z తరం బాగా చదివిస్తే చాలని, వచ్చే ఏడాది నుంచి అకడమిక్ పురోగతి వస్తుందన్నారు. లీడర్ షిప్ ట్రెనింగ్ ప్రోగ్రాం బాగున్నాయా లేదా అనేది అందరూ తెలియజేయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ శిక్షణ కాలంలో వసతులు బాగున్నాయా, భోజనం బాగుందా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తెలియజేస్తే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ...విద్యాశాఖను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై ప్రిన్సిపల్ సెక్రెటరీ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. విద్యాశాఖలో పురోగతి తీసుకువచ్చేందుకు ఎంతో దూరపు ఆలోచనతో పనిచేస్తున్నారన్నారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో కోర్, యాక్సె సెరిష్ అని ఉంటుందని, ఎక్కువ మన శ్రమని యాక్సె సెరిష్‌పై పడుతుంటామని, అది ప్రత్యేకంగా విద్యాశాఖలో అలా పెడితే పిల్లల జీవితం బాగుండదని, అలా కాకుండా కోర్‌ఖి డైరెక్ట్‌గా వెళ్లాలన్నారు. విద్యాశాఖలో ప్రిన్సిపల్ సెక్రెటరీ నాయకత్వం రావడం వల్ల ప్రధానోపాధ్యాయులలో నాయకత్వం సాధ్యమవుతోందన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ అద్భుతమైన నాయకుడు, మేనేజర్ అని అన్నారు. ఆయన నేతృత ్వంలో విద్యాశాఖ మరింత బాగవుతుందని, ఇందులో కలెక్టర్లను కూడా భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. రాబోయే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు ఎంతో ముఖ్యమైనవని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నాయకత్వం తీసుకుని భవిష్యత్తులో ఒక పాఠశాలని ఆలయంగా మార్చేందుకు, మంచి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందులో అందరి భాగస్వామ్యంతో కీలకమైనదని, మనసా, వాచాతో ఎంఈవోలు, హెచ్ఎంలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. అంతకముందు ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఆర్జేడీ శామ్యూల్, డీఈవో ప్రసాద్‌బాబు, ఏపీసీ నాగరాజు, ఆర్ఐవో వెంకట రమణనాయక్ మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లో ఎంఈవో-1,2లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ గురువారం బికెఎస్‌లో జరుగుతున్న ఎల్ఎల్ఎన్ శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేయనున్నారు.



మాట్లాడుతున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్

# ఎంఎస్ఎంఈ సర్వే పనులు వేగవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎంఎస్ఎంఈ సర్వే పనులు వేగవంతం చేయాలని అలాగే జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు రుణ సహాయాన్ని అందించి అన్ని విధాలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డిస్టిక్ ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, పరిశ్రమల అధికారి సంజీవ్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇదివరకే పరిశ్రమల స్థాపనకు కేటాయించిన ప్లాట్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి వచ్చిన దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం

మిగతా 4 లో...

# ఏళ్లనాటి పశువైద్య శాల..




- ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఉద్యోగుల భయాందోళన
- వర్షం వస్తే తడిసి ముద్దవుతున్న మందుల స్టాక్, ఫైళ్లు

వివరాలు 4 లో...

## కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహనా సదస్సు



అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖులు.

**రాయదుర్గం రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త:**

స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల జాతీయ సేవా పథక విభాగము మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమం దుర్వినియోగం మరియు సైబర్ బెదిరింపుల అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసులు ప్రసంగిస్తూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సోషల్ మీడియా వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని అదే సమయంలో సోషల్ మీడియా దుర్వినియోగం సైబర్ బెదిరింపులు కూడా అధికమయ్యాయని, సమస్య అధికం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాల పైన దృష్టి సారించిందని, అందులో భాగంగా ఉన్నత విద్యాశాఖ ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సైబర్ బెదిరింపుల ప్రభావం విద్యార్థుల పైన కూడా పడుతున్నదని వీటిని అధిగమించడానికి అవసరమైన చట్టాలను గురించి తెలుసుకోవాలన్నారు. విద్యార్తులకు అవగాహన కల్పించడానికి ముఖ్యఅతిథిగా వవిచ్చేసిన స్థానిక న్యాయవాది జి.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ ఎంత అభివృద్ధి జరిగిందో అంత ఇబ్బంది కూడా కలులుగుతన్నదని, సామాజిక మధ్యమాల దుర్వినియోగం, సైబర్ బెదిరింపులు కూడా పెరిగాయని, ఇవి రాష్ట్రానికో దేశానికో పరిమితం కాదని, ఇతర దేశాల నుంచి కూడా జరుగుతున్నాయని, అందువల్ల ఇతర దేశాల నుంచి వచ్చే సైబర్ బెధిరంఇపులు నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి సరైన చట్టాలు రూపొందించడం చాలా అవసరమన్నారు. ఇండియాన్ పీనల్ కోడ్ నందు డిజిటల్ టెక్నాలజి మార్ఫింగ్, సైబర్ బెదిరింపులు, సైబర్ నేరాలకు సంబంధించిన సెక్షన్లను చేర్చడం జరిగిందన్నారు. అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ ఆఫీసర్లు మాట్లాడుతూ యాక్టెస్ రష్మిక మందాన కూడా వీడియో మార్ఫింగ్ కు గురిఅయ్యారని, ఆమెను నేషనల్ అంబాసిడర్‌గా కేంద్రం నియమించడం జరిగిందని, భారత రాజ్యాంగాన్ని అనుసరించి ప్రతి ఒక్కరు గౌరవంగా జీవించే హక్కు ఉందని, ఏ వ్యక్తి గౌరవానికి భంగం కలిగే విధంగా సామాజిక మధ్యమాల దుర్వినియోగం సైబర్ బెదిరింపులు కూదని విద్యార్థులకు తెలిపారు. ఇలాంటి వాటి పట్ల విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పరిషా షిర్డోష్, గురుమూర్తి, అమీర్ హుస్సేన్, డి.నారాయణ, జి.కోదండరాములు, దొడ్డ నాగప్ప, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు విప్రమలై లక్ష్మినరసింహస్వామి ఆలయంలో కార్తీక దిపోత్సవం

**రాయదుర్గం, నవంబర్ 27 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మల్లాపురం గ్రామసమీపాన వెలసిన శ్రీ విప్రమలై లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో నేడు(గురువారం) సాయంకాలం 5గంటలకు కార్తీక మాసం సందర్బంగా కార్తీక దిపోత్స్వ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆలయ కమిటి గౌరవాధ్యక్షుడు శ్రీరామ్మూర్తి స్వామిజీ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున భక్తులు, పుర ప్రజలు అందరూ తప్పకుండా హాజరై స్వామివారి మహా మంగళహారతి, తీర్థప్రసాదం సీన్వకరించాల్సిందిగా గౌరవాధ్యక్షుడితో పాటు కమిటి సభ్యులు కోరారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి – సిపిడిఓ లక్ష్మిప్రసన్న

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త:**




గోడపత్రికలను విడుదల చేస్తున్న సిడిపిఓ తదితరులు.

బాల్య వివాహాలు అరికట్టెందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సిపిడిఓ లక్ష్మిప్రసన్న పిలుపునిచ్చారు. బాల్య వివాహ్‌ముక్త్ భారత్ ప్రారంబోత్సవం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిల్లీలో లాంచ్ చేస్తున్న బాల్ వివాహ్‌ముక్త్ భారత్ కార్యక్రమంనకు అనుసంధానంగా బుధవారం కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిడిపిఓ లక్ష్మిప్రసన్న హాజరై మాట్లాడారు. బాలబాలికలకు బాల్య వివాహం వలన జరిగే అనర్థాలు, బాల్య వివాహ నిరోధక అధికారులు వారి విధులు బాల్య వివాహ నిరోధక చట్టం మరియు పిసిపిఎన్‌డిటి యాక్ట్ గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహముక్త్ భారత్ పై ప్రతిజ్ఞ చేపించారు. కాలేజీ ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత మంచి మార్గంలో వెళ్లడం వలన దేశ భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా ఉంటుందని, బాలబాలికలు ఎలాంటి విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమాన అవకాశాలు అందిపుచ్చుకునేలా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ బాలికల బుతుస్రావ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆ సమయంలో పాటించవలసిన శుభ్రత గురించి మరియు బాల్య వివాహాల వలన చిన్న వయసులో గర్భం దాల్చడం వలన తల్లికి బిడ్డకు ప్రమాదం జరగడమే కాకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, కనుక బాల్య వివాహాలు చేసుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ భారతి మరియు సుధా, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్త మృతికి నివాళులు అర్పించిన తెదేపా నాయకులు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త:**



బౌతిక కాయం వద్ద నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు

పట్టణంలోని 7వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్త హనుమంతు గుండె పోటుతో బుధవారం స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ శర్మస్‌వలి ఆ కుటుంబాన్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుటుందని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు నాయకులు వెలుగు లోకేష్, పురుషోత్తం, రోషన్, తెదేపా నాయకులు జయప్రకాష్, సునీల్‌కుమార్, మణితేజ, కూనే సాయినాథ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో వ్యక్తి మృతి

**కణేకల్లు, నవంబర్ 27 ప్రభాతవార్త: :**



మృతి చెందిన మారెన్న ఫైల్‌ఫోటో

మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన పెద్ద హనుమంతప్ప కుమారుడు మారెన్న(38)కిడ్నీ వ్యాధితో మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గత మూడు రోజుల నుండి జ్వరంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కొరకు బళ్లారికి వెళ్లగా కిడ్నీ బాధతో మరణించారని అక్కడి వైద్యులు నిర్థారించినట్లు కాలనీ వాసులు తెలిపారు. మృతుడుకి భార్య నాగమ్మ, అరవిందు, కార్తీక్, పాండు ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారన్నారు. కుటుంబ పెద్దదిక్కు కోల్పోవడంతో ముగ్గురు పిల్లలు దిక్కులేకుండా పోయింది. ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు తెలిపారు.

## పరిశుభ్రతకు పెద్ద పీట

**హిందూపురం టౌన్ నవంబర్ 27 ప్రభాతవార్త**



నింకంపల్లి రోడ్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ బలరాంరెడ్డి

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు బుధవారం పట్టణంలోని నింకంపల్లి రోడ్డులో ఉన్న శారద మున్సిపల్‌పాఠశాల ప్రాంతంలో చైర్మన్‌పర్యటించారు ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో పిచ్చి మొక్కలు పెరిగి ఉండడం గమనించి దానివల్ల విష పురుగులు వచ్చే అవకాశం ఉందని వెంటనే మున్సిపల్ సిబ్బందిని పిలిపించి పిచ్చి మొక్కలను తొలగించారు అదేవిధంగా నీటి పైపు లీకేజీ ఉండడం గమనించి వెంటనే మున్సిపల్ అధికారులను పిలిపించి లీకేజీని అరికట్టాలని ఆదేశించారు డంపింగ్ యార్డ్ అస్తవ్యస్తంగా ఉండడం వలన స్థానిక ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని బ్లీచింగ్ చల్లి శుభ్రంగా ఉంచవలసిందిగా ఆదేశించారు. ఆయా వార్డుల పరిధిలో అధికారులు అపరిశుభ్రతలను పరిశీలించి వెంటనే పరిశుభ్రత పనులు చేపట్టాలని తెలిపారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**హిందూపురం టౌన్ నవంబర్ 27 ప్రభాతవార్త**



పట్టుబడిన మద్యం చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు కొల్లకుంటలో బుధవారం హిందూపురం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి 80000 విలువగల కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు కొల్లకుంటలోని ఓ ఇంటిలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్నారని ముందస్తు సమాచారం రావడంతో ఎక్సైజ్ పోలీసుల బృందం దాడులు నిర్వహించేందుకు వెళ్లారు ఎక్సైజ్ పోలీసులు వస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న కర్ణాటక మద్యం విక్రయదారులు పరారీ అయ్యారు హిందూపురం ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య సిబ్బంది రెవెన్యూ, సచివాలయ ఉద్యోగుల సమక్షంలో ఇంటికి తాళం తొలగించి కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కర్ణాటక మద్యం విక్రయించిన సరఫరా చేసిన చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు

## బేడా బుడుగ జంగం ప్రజలకు వెంటనే ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి

**రాయదుర్గం, నవంబర్ 27 ప్రభాతవార్త:**



తహాసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

పట్టణంలో నివసిస్తున్న బేడా బుడగ జంగం ప్రజలు గత 60సంవత్సరాలుగా పట్టణంలోనే జీవనం సాగిస్తున్నప్పటికి ఇంతవరకు వారికి ఎటువంటి ఇంటి స్థలాలు ప్రభుత్వం నుండి లబ్ది పొందలేదని, ఇంటి స్థలాలు లేక ఇంటి బాడుగలు కట్టుకునే స్థోమత లేక బొంతడేరాల్లోనే నివాసం ఉంటున్నారని వారికి వెంటనే ఇంటి స్థలాలు మంజూరుచేసి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని తహాసీల్దార్ కార్యాలయం వద్ద బేడా బుడగ జంగం ప్రజతో కలిసి సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేసి తహాసీల్దార్ నాగరాజుకు విపతిత్రం అందించారు. అనంతరం ఎం. నాగార్జున మాట్లాడుతూ బేడా బుడగ జంగం ప్రజలు బొంతడేరాల్లోనే నివాసం ఉంటూ విషపురుగులు, ఎలుకలు, డేరాలో ప్రత్యక్షమవుతున్నా తప్పనిపరిస్థితుల్లో బొంతడేరాల్లోనే జీవనం సాగించడం జరుగుతోందన్నారు. అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఓ చోట ఇంటి స్థలాలు ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గతంలో ఉన్న తహాసీల్దార్ చిట్టిబాబును అభ్యర్థించారన్నారు. వారు సానుకూలంగా స్పందించారని, బుడగ జంగాలు 40కుటుంబాలు అడుక్కున్న వెంటనే పట్టణ శివారులో మాల్లాపురం రూట్‌లో ఉన్న కొండ ప్రాంతంలో వారం రోజులుగా దాదాపు మూడున్నర లక్షలు ఖర్చు చేసి భూమిని సదును చేసుకున్నారన్నారు. ఉదయాన్నే డేరాలు వేసుకోవాలని ఆ సదర్ చేసుకున్న ప్రాంతంలో వెళ్లగా ఇక్కడ ఈ స్థలం మాకు కేటాయించారని వేరే వాళ్ల ఆ స్థానిక ప్రజల సంఘం బోర్డు పికి వారి బోర్డును ఏర్పాటు చేసుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఒకటి చెప్పి ఒకటి చేసిపోతే కనీసం ఈ ప్రభుత్వమైనా వచ్చితమకు గూడు ఏర్పాటు చేస్తుందని నమ్మిన ప్రజలు ఇప్పుడు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. వీరికి రేషన్ కార్డు లేక ప్రభుత్వం పథకాలు గాని, ప్రభుత్వం నుండి వచ్చే రేషన్ గాని వారికి ఏమాత్రం అందడం లేదని, రేషన్ కార్డులు మంజూరు కార్యక్రమంలో వారికి రేషన్ కార్డులు అందేలాగా రాష్ట్ర ప్రబుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారికి ప్రభుత్వ స్థలాలు చూపించి ఐదు లక్షలతో ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణాలలో అవకాశం కల్పించాలన్నారు. లేని పక్షంలో వారి సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలంతో పాటు వారికి ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వకపోతే ఉద్యమం కార్యచరణ రూపొందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కొట్రేష్, ఏపి రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి, ఏపి మహిళా సమైఖ్య తాలుకా ప్రధాన కార్యదర్శి పార్వతి, బేడ బుడగ జంగం ప్రజలు నాగయ్య, వన్నూరప్ప, పెద్ద బాలయ్య, బలగలా జమ్మన్న, మోతి శ్రీనివాసులు, మారెక్క, గౌరమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సూపర్వైజర్.

**బ్రహ్మసముద్రం నవంబర్ 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల యందు బుధవారం బాల్య వివాహ ముక్త్ భారత ప్రోగ్రాం ఏర్పాటు చేసిన అంగన్వాడి సూపర్వైజర్ లు ఈ కార్యక్రమం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కాసింబి మరియు రామాంజనమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ కార్యక్రమంనకు పాఠశాల ప్రిన్సిపల్ మహాలక్ష్మి అధ్యక్షత వహించడం జరిగింది “మాకు బాల్యం కావాలి బాల్య వివాహం వద్దుఖిఅనే విషయం మీద. చర్చించడం జరిగింది బాలలు అంటే ఎవరు బాలలహక్కులు బాల్యవివాహాలు జరగడానికి కారణాలు బాల్యవివాహాలు జరిగితే నష్టాలు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 మరియు 2012 ప్రకారం31 39 చట్టం ప్రకారం బాల్య వివాహం చేసుకున్న వరుడికి పెళ్లికి సహకరించిన పెద్దలకు రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా వంటి శిక్షలు ఉంటాయని ఈ సమావేశం నందు చర్చించడం జరిగింది ఈ సమావేశం నందు పాఠశాల టీచర్స్ మరియు అంగన్వాడి కార్యకర్తలు బాలికలు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని పరిశీలించిన మెట్టు

**కణేకల్లు, నవంబర్ 27 ప్రభాతవార్త:**



వరి ధాన్యంను పరిశీలిస్తున్న మెట్టు గోవిందరెడ్డి, వైకాపా నాయకులు

మండల కేంద్రం లో కౌలు రైతులను ఆదుకోవాలని వైయస్ఆర్‌సిపి పార్టీ నాయకులు తెలిపా రు. బుధవారం కణేకల్లు గ్రామానికి వచ్చిన వైయస్ పార్టీ నియోజకవర్గం సమ న్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కణేకల్లు రోడ్డుకి ఇరువైపులా ఉన్న వరిధాన్యాన్ని కిలో మీటర్ల మేర నిల్వ ఉన్నా ధాన్యాన్ని పరిశీలించారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రం ద్వారా రైతుల నుండి వరి ధాన్యాలను కొనుగోలు జరిగేదన్నారు. కానీ ఇప్పుడు దళారులు రైతులను నట్టేట ముంచుతున్నారని తెలిపారు. ఈ రైతులను ఏఅధికారులు ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తెలిపారు. కనీసం రైతులకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి కౌలు రైతులను ఆదుకోవాలని మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. మెట్టు గోవిందరెడ్డి కణేకల్లులోని చుట్టుప్కల ఉన్న రైతులు ఉన్న ధాన్యం నిల్వ ఉన్నచోట వెళ్లి రైతులను అందర్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు ఆలేరు రాజుగోపాల్‌రెడ్డి, ఆలూరు చిక్కన్న, మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, మారంపల్లి మారెన్న, హనుమాపురం పైనేటి తిమ్మప్ప, కళేకుర్తి జయరాంరెడ్డి, శర్మాస్, టిఎస్ఎస్ రవుఫ్, ఎర్రగుంట కేశవరెడ్డి, వైయస్ఆర్‌సిపి పార్టీ కార్యకర్తలు మరియు వరి రైతులందరూ పాల్గొన్నారు.

## రైలు కింద పడి విద్యార్థి ఆత్మహత్య

**డి.హీరేహాళ్, నవంబర్ 27 ప్రభాతవార్త:**



ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి

కర్ణాటకలోని బళ్లారిలో విద్యాబోదన చేస్తున్న విద్యార్థి తేజ (20) బళ్లారిలో గూడ్స్ రైలుకు ఎదురువెళ్లి ఆత్మహత్య చేసుకున్నా డు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థి తేజ దినచర్యలో భాగంగా కాలేజీకి వెళ్లాడు. మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ నాగల్లి రాజు, టిడిపి నాయకులతో వెళ్లి విద్యార్థి మృతదేహాన్ని విమ్స్‌కు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని డి.హీరేహాళ్‌కు తరలించి తల్లిదండ్రులకు అప్పగించారు.

## జోనల్ లెవెల్ క్విజ్ కాంపిటిషన్లో కణేకల్లు ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కణేకల్లు, నవంబర్ 27 ప్రభాతవార్త:**



ప్రతిభ చాటిన ప్రభుత్వ స్కూల్ విద్యార్థినిలు

జోనల్ లెవెల్‌లో జరిగిన క్విజ్ కాంపిటీషన్స్‌లో విద్యార్థినులు సెకండ్ ప్రైజ్ సాధించారు. కణేకల్లు పట్టణంలోని జెడిపిహెచ్ఎస్ గర్ల్స్‌స్కూల్లో బుధవారం జరిగిన పాఠశాల సంబంధించిన విద్యార్థులు సెకండ్ ప్రైజును సాధించారు. ఈ జోనల్ లెవెల్‌లో జరిగిన క్విజ్ కాంపిటిషన్లో కే ఫిర్దోష్ పదవ తరగతి మరియు ఎస్.సుష్మ పదవ తరగతి ఈ అమ్మాయిలు సాధించిన వీరికి గైడ్‌గా టీచర్స్ బి.రుకిర్మణి, బి.బాగ్యలక్ష్మి మరియు స్కూల్ హెడ్మాస్టర్ ఎం.మల్లికార్జునరావు ఇచ్చిన ప్రోత్సాహంలో ఈ ఆటలో గెలుపును సాధించారు. ఈ ఆనందంలో జడ్పిహెచ్ఎస్ గర్ల్స్‌స్కూల్ సంబంధించిన విద్యార్థినిలు, ఉపాధ్యాయులు అందరూ ఈ ఆనందంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**శెట్టూరు, నవంబర్ 27 ప్రభాతవార్త**



భూమి పూజ చేస్తున్న దృశ్యం

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఉసిరి పాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు శెట్టూరు మండలం బసంపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కొరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రార్ష్ట నాయకులు గూభనపల్లి నాగరాజు, అనంతపురంజిల్లా అధ్యక్షులు సాకే గురు మూర్తి మాదిగ, జిల్లా సలహాదారులు పిఎస్ చాంద్‌బాషా, కళ్యాణదుర్గం తాలూకా గౌరవాధ్యక్షులు అనుంపల్లి రామన్న, కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులు కృష్ణాపురం బాబు, తాలూకా అధికార ప్రతినిధి, చింతలపల్లి మైలారప్ప, కుందుర్పి మండల అధ్యక్షులు నిజవల్లి హరీష్ శెట్టూరు మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి, మండల ఉపాధ్యక్షులు, బసంపల్లి మహేష్, బసంపల్లి గ్రామ ఎస్సీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం తాకట్టుకు అసలుతో సంబంధం లేకుండా వడ్డీతోనే రెన్యూవల్ చేసుకోవాలి - ఎంపిటిసి

**శెట్టూరు, నవంబర్ 27 ప్రభాతవార్త**



బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బంగారం తాకట్టు పెట్టిన రైతులకు అసలుతో సంబంధం లేకుండా వడ్డీ కట్టించుకోవాలని ఎంపిటిసి లింగన్న డిమాండ్ చేశారు. బుధవారం కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం ములకలేడు గ్రామంలో యూనియన్ బ్యాంక్ వద్ద రైతులు నిరసనకు దిగారు. వీరికి టిడిపి ఎంపిటిసి లింగన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు తలారి ప్రభాకర్, టిజె.నరసింహామూర్తిలు మద్దతు తెలిపారు. అనంతరం బా ్యంకు మేనేజర్‌కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. నాయకులు, రైతులు మాట్లాడుతూ.. బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టిన రైతులు వడ్డీ, అసలు కట్టి రెన్యూవల్ చేసుకోవాలని బ్యాంకు సిబ్బంది చెప్పడం జ రిగింది. కానీ రైతులు ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని వడ్డీ కట్టించుకుని రెన్యూవల్ చేసుకోవాలని మేనేజర్‌ని సవినయంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎల్‌రంగప్ప, ఎంపిటిసి, తలారి ప్రభాకర్, టిజె నరసింహమూర్తి, తిప్పనపల్లి దొడ్డయ్య, బొజ్జప్ప, సిద్ధారెడ్డి, మాజీ డిఎల్ఆర్, వైఎం ఎర్రిస్వామి, లక్ష్మప్ప,రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన, ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేస్తున్న డాక్టర్‌కార్తిక్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రత్నాభాయి

**బెలుగుప్ప, నవంబర్ 27 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో కెజిబివి పాఠశాలలో బుధవారం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.కార్తిక్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రత్నాభాయిలు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు బాల్య వివాహాలపట్ల అవగాహన పెంచుకోవాలని, బాల్య వివాహం జరగడం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకోవాలని పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరత్నభాయి, ఏఎన్ఎం రాధ పాల్గొన్నారు.

## ఆశ్రమానికి తాగునీటి సౌకర్యంపై పరిశీలన

**కుందుర్పి, నవంబర్ 27 ప్రభాతవార్త**



ఆశ్రమాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో వెలసిన శ్రీ సద్గురు భంభం బాబా ఆశ్రమంకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు బుధవారం శ్రీరామరెడ్డి తాగు నీరు ఇవ్వడానికి డిఇ శ్రీనివాసులు, డిఇ శిరీష్, సూపర్‌వైజర్ షఫీ పరిశీలించి ఆశ్రమంనకు తాగునీరు సౌకర్యం చేస్తామని డిఈ శిరీష గ్రామ ప్రజలకు తెలిపారు. భంభంబాబా సేవకుడు మాజీ ఎంపిటిసి మల్లికార్జున శ్రీరామరెడ్డి అధికారులను తాగునీరు ఇవ్వాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. శ్రీరామరెడ్డి ఆఫీసర్ శిరీష వెంటనే స్పందించి ఆశ్రమ అనువైన ప్రాంతాలను పరిశీలించి వెంటనే ఆశ్రమంకు తాగునీరు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

## చిన్నారి లిఖిత వైద్య ఖర్చులకోసం రూ.20 వేల వితరణ

**కళ్యాణదుర్గం, నవంబర్ 27 ప్రభాతవార్త**



ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

బెంగళూరులో చికిత్స పొందుతున్న చిన్నారి లిఖిత వైద్య ఖర్చులకోసం పట్టణంలో పలువురు ఉద్యోగులు యువకులు ఆర్థిక సాయం చేశారు. యూనియన్ బ్యాంకులో పనిచేస్తున్న లోకేష్ రూ.10 వేలు, రమేష్ రాజా వినయ్ మిత్రబృందం మరో రూ.10వేలు కలిసి రూ.20వేలను చిన్నారి చిన్నాన్న పురుషోత్తంకు అందజేశారు. చిన్నారి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రూపుల, సూర్య టైల్స్ సురేష్, జ్యోతిర్మయి బాలికల కళాశాల కరస్పాండెంట్ రాము, సంజీవ్, ఆర్టీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొండూరులో భార్యను హత్య చేసిన భర్త

### -అక్రమ సంబంధమే హత్యకు కారణమా ?

**లేపాక్షి, నవంబర్ 27 ప్రభాతవార్త**



హత్యకు గురైన ఈశ్వరమ్మ

మండలంలోని కొండూరు గ్రామంలో భర్త భార్యను గొంతు కోసి హత్య చేసిన సంఘటన ఎస్‌సి కాలనీలో చోటు చేసుకుంది. ఎస్ఐ నరేంద్ర తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. లేపాక్షి గ్రామానికి చెందిన రాజశేఖర్ అనే వ్యక్తికి కొండూరు గ్రామంలోని ఎస్‌సి కాలనీకి చెందిన ఈశ్వరమ్మ (32)తో 12 సంవత్సరాల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు కుమారులు హేమంత్ (10), జశ్వంత్ (6) వున్నారు. రాజశేఖర్ టైలరింగ్ పనిచేస్తూ భార్య పిల్లలతో లేపాక్షి ఎస్‌సి కాలనీలో నివాసం వుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈశ్వరమ్మ ఓ వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి వుందని రాజశేఖర్ అనుమానిస్తూ వుండేవాడు. అప్పుడప్పుడు ఈశ్వరమ్మ తనతండ్రి నల్ల గుర్రప్పకు ఈ విషయాన్ని ఫోన్‌లో చెబుతూ వుండేదన్నారు. ఈ నేపథ్యంలో తన కుమార్తె కొండూరు గ్రామానికి వచ్చి నా రెండవ కుమారుడు శంకర్ ఇంటిలో వున్నదన్నారు. తన అల్లుడు రాజశేఖర్ తాగినమైకంలో కొండూరు గ్రామంలో ఇంటికివచ్చి తన కుమార్తెతో గొడవ పడుతూ వుండేవాడని,తన తండ్రి సర్ది చెప్పేవాడని ఎస్ఐ తెలిపారు. బుధవారం తెల్లవారుజామున దాదాపు 4.30గంటలసమయంలో భార్యా భర్తలు గొడవపడుతున్నారని చిన్నగుర్రప్ప,అతని పెద్దకుమారుడు గురుమూర్తి తన కుమార్తె వున్న ఇంటికి వెళ్లడం జరిగింది. తన అల్లుడికి సర్ది చెప్పి ఆమె తండ్రి ఇంటికి వెళుతున్న సమయంలో కుమార్తె గట్టిగా అరవడంతో తాము వెనుతిరిగి వెళ్లామన్నారు. ఆ సమయంలో తన అల్లుడు రాజశేఖర్ రక్తపు కత్తితో ఇంటినుండి బయటకురాగా ఏమి జరిగిందని తాము అడిగామన్నారు. తమకు సమాధానం చెప్పకుండా ద్విచక్రవాహనంలో కత్తితో పాటు లేపాక్షి వైపువెళ్లడం జరిగిందన్నారు. వెంటనే ఇంటిలోకివెళ్లిచూడగా రక్తపు మడుగులో తన కుమార్తె ఈశ్వరమ్మ పడి వుందన్నారు. తన అల్లుడు రాజశేఖర్ గొంతు కోసి పారిపోయాడని తెలిపారు. తమ కుమార్తెను కిరాతకంగా హత్య చేసి పారిపోయిన రాజశేఖర్‌పై మృతురాలి తండ్రి నల్లగుర్రప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి




జడ్జి మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 27 ప్రభాతవార్త**

బ్యాల వివాహాలను నిర్మూలించాలని గుత్తి సీనియర్ సివిల్ జడ్జి ఎం. కాశీనాథ్ ఆచారిపేర్కొన్నారు. ఏపిఆర్‌జెసి బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించిన బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో గుత్తి మండల న్యాయసేవా సమితి చైర్మన్, 6వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి ఆదేశాల మేరకు గుత్తిసీనియర్ సివిల్‌జడ్జి ఎం.కాశీనాథ్ ఆచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అన్ని రంగాల్లో బాలికలే ప్రథమస్థానంలోవున్నారన్నారు. బాలకార్మికుల వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకసంస్థలను ఏర్పాటుచేయడం జరిగింద న్నారు. 18 సంవత్సరాలోపు బాలబాలికలు ఏదైనా సంస్థలో పనిచేస్తుంటే బాలకార్మికులకింద, 18సంవత్సరాలలోపు బాలబాలికలకు వారి తల్లిదండ్రు లు వివాహంచేయరాదని అలా చేస్తే తమ దృష్టికి తెస్తే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలియచేశారు. బాల్యవివాహాల నిర్మూలన కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎస్.ఢిల్లీశ్వరి, ప్రిన్సిపాల్ విజయలత, సూపర్‌వైజర్ నాగేశ్వరి, ప్యానల్ అడ్వకేట్ విసి గంగాధర్‌కుమార్, కోర్టు సిబ్బంది, టైపిస్ట్ ఎస్.సాధిక్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదును ఒక ఉద్యమంలా చేపట్టాలి
### - సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు

పామిడి, నవంబర్ 27 ప్రభాతవార్త

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని ఆ పార్టీ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్, మాజీ ఎంపిటిసి సభ్యులు నల్లబోతుల శ్రీనివాసులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని 9వ వార్డులో బుధవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాపక్షం టిడిపి లక్ష్యం అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సాధిస్తున్న ప్రగతికి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.

టిడిపి శాశ్విత సభ్యత్వం రూ.లక్ష కాగా రూ.100తో సాధారణ సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రూ.2లక్షల ప్రమాద భీమా ఉం డగా, ప్రస్తుతం రూ.5లక్షలకు పెంచిన అధినేత చంద్రబాబునా యుడు, యువ నేత లోకేష్ కార్య కర్తల అభ్యున్నతే ధ్యేయంగా ము ందుకెళ్త న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రంగ నాయకులు, బెస్త వారి సుంకప్ప, వెంకటరమణ, హనుమంతు కేశ వాచారి తదితరులు పాల్గొన్నారు.



టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్న ఆ పార్టీ శ్రేణులు

## మాకు తగిన న్యాయం చేయండి
### -ఆర్‌జేడిని కోరిన ఆర్ట్, వర్క్, హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష ద్వారా విద్యాహక్కు చట్టంలో భాగంగా రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలలో ఆర్ట్, క్రాఫ్ట్, పిఈటి, కాంట్రాక్టు టీచర్లుగా సుమారు 5వేల మంది 2012 నుంచి పనిచేస్తున్నామని మాకు తగిన న్యాయం చేయాలని ఆర్ట్ , వర్క్, హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పార్ట్‌టైమ్‌కాంట్రాక్ట్ ఇన్‌స్ట్రక్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు సిహెచ్ఎన్ దేవేంద్రరావు బుధవారం ఆర్‌జెడికి ఒక వినతిపత్రం ద్వారాకోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ విభాగాలకు చెందిన మేము అందరం సెకండరీ గ్రేడ్ టీచర్ అర్హత కలిగి ఉన్నామని, జిల్లా సెక్షన్ కమిటీచే (డిఎస్‌సి) మెరిట్ కం రోస్టర్ విధానంలో సెలెక్ట్ కాబడి పని చేస్తున్నాము. ప్రస్తుతం గౌరవ వేతనం రూ.17,470 చెల్లిస్తున్నారు.

పెరిగిన ధరలతో వచ్చే వేతనాలు సరిపోక కుటుంబ పోషణకి అప్పులు చేయవలసి వస్తుంది. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రులు స్పందించి మా వేతనాలు ప్రస్తుత ధరలకు అనుగుణంగా మాకు న్యాయం చేయాలని ఆర్‌జెడిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.కృష్ణయ్య, రాధ, తిప్పేస్వామి కోరారు.

## దివ్యాంగుడికి మూడు చక్రాల సైకిల్ వితరణ
### - ఎన్‌కెసి స్వచ్ఛంద సేవా సంస్థ

అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

నిరుపేద దివ్యాంగులు ప్రముఖ హార్మోనిస్టు ప్రభాకర్ సహాయం కోరగా ఎన్‌కెసి స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి ఎన్.కమలనాథ్ ఆధ్వర్యంలో స్థానిక దిశా పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ వెంకటేషులు, లగు చిత్ర దర్శకులు తరిమెల రాజు చేతులు మీదుగా మూడు చక్రాల సైకిల్ ఉ చితంగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సామాజిక సేవ ఎంతో ఉత్తమమైంది. సమస్యలకు సమాధానాలు తెలుసుకోలేక ఎందరో నిరుపేదలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. అలా జరగకుండా మనిషి రూపంలో అవసరాలు తీర్చ గలిగితే నిరుపేదలు శరణార్థుల హృదయాల్లో దేవుడిలా మిగిలిపోతారని, అందరూ అలాంటి మానవ సేవలో తరి ంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కాలనీ మాజీ సర్పంచు హుస్సేన్, ఫైట్ ఫర్ రైట్స్ అధ్యక్షులు కెపి రాజు, తెలుగు వెలుగు టీవి రెడ్డి, శంకర్‌రెడ్డి, సాకే సుధాకర్, లింగాల పవన్ తదితరులు పాల్గొన్నారు.



మూడు చక్రాల సైకిల్‌ను వితరణ చేస్తున్న ఎన్‌కెసి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

## రాయల్టీ పెనాల్టీల పేరుతో వేధింపులు

బుక్కరాయసముద్రం నవంబర్ 27 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని ట్రాక్టర్ యజమానుల పై అమిగోస్ మినరల్స్ మైనింగ్ శాఖ సంయుక్తంగా మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పై రాయల్టీలు పెనాల్టీల పేరుతో చేస్తున్న వేదింపులు ఆపాలని ట్రాక్టర్ యజమానులు,హమాలీల సంఘం అమిగోను మినరల్‌స సంస్థ చెల్లించాల్సిన 150 కోట్లను వెంటనే చెల్లించాలని,బుదవారం ట్రాక్టర్ల యజమానులు,సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యలు నల్లప్ప,మండల కార్యదర్శి కుళ్ళాయప్ప తహాశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగ వారు మాట్లడుతూ బుక్కరాయ సముద్రం మండలంలో 100కు పైగా ట్రాక్టర్లు యజమానులు ఏ ప్రభుత్వాల సహకారం లేకపోయినప్పటికి లక్షల రూపాయల అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ట్రాక్టర్లు కొని హమాలీలను పెట్టుకొని తమ జీవనం కోసమే కాకుండా జిల్లా అభివృద్ధిలో భాగంగా పని చేస్తున్నారు.వీటి ద్వారా రాళ్లు,కంకర ,ఇసుక,మట్టిని తవ్వుకొని అనంతపురం నగరానికి రవాణా చేస్తూ దాదాపు 500 కుటుంబాలకు ఈ వాహ నాలపై ఆధారపడి జీవిసున్నారు .వీరంతా ఎస్సీ,ఎస్టీ, బిసి,ఇతర సామా జిక తరగతులకు చెంది నవారు. ఎవరికి ఉద్యో గాలు ఇతర ఉపాది లేక పోవడంతో ట్రాక్టర్ల ద్వారా ఉపాది పొందు తున్నా రు. గత ప్రభుత్వంలో అమిగోస్ రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ గనుల శాఖ ఒప్పందం చేసుకొని ట్రాక్టర్ల పై పెనాల్టీలు,రాయల్టీ వేసి ట్రాక్టర్ యజమానుల పై వేదింపులకు గురిచేస్తున్నారు.వారిపై చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.



తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నదృశ్యం

## స్వర్ణ పంచాయితీ సర్వే, ఇంటీ పన్నులు వంద శాతం పూర్తి చేయాలి

అనంతపురం రూరల్,నవంబర్27ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలో ఇంటీ పన్నులు,అదే విధంగా స్వర్ణ పంచాయితీ సర్వే వంద శాతం పూర్తి చేయాలని డియల్‌పిఓ సుమన జయంతి సచివాలయ ఉద్యోగులకు తెలియజేశారు. కక్కలపల్లి కాలనీ పంచాయితీలోనిసచివాలయం1 నికార్యదర్శియు. హిదయ తుల్లాలతో కలసి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సచివాలయ ఉద్యోగు లతో స్వర్ణ పంచాయితీవెబ్సైట్ లోపంచాయితీకిసంబందించిన ఇంటీ పన్నుల వివరాలు, పన్నేతరాలు,మరియు గ్రామ పంచాయితీ ప్రోఫైల్‌కి సంబందించిన అన్ని వివరాలు నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీ వ్యాప్తంగా ఇంటీ పన్నులు, స్వర్ణ పంచాయితీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని వివరాలు నమోదులో ఎటు వంటీ తప్పులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సచివాలయ కార్యదర్శి పవన్ కుమార్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఇక్బాల్ మహ్మద్

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే పంచాయితీ ధ్యేయం.
### విలేఖర్ల కాలనీకి పోవు దారి చివరన చెత్త కుండిని ఏర్పాటు చేయాలి ప్రజలు.

అనంతపురం రూరల్,నవంబర్ 27 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు గ్రామంలో నివాసించే ప్రజల ఆరోగ్యంను కాపడడమే మా లక్ష్యమని అందులో భాగంగా పంచాయితీలో ప్రతిరోజు పరిస రాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు తెలడంతో పంచాయితీ కార్మికు లకు తెలియజేడంతో కార్మికులు పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు ఆనారోగ్యం బారినపడకుండా తగు చర్యలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు పంచాయి తీలో ప్రతి రోజు డ్రైనేజీ కాలువలు,వీధులను శుభ్రం చేస్తూ కాలువలపై బ్లీచింగ్ పౌడర్‌ను వేచి,పరిసరాలను పరిశుభ్రం ఉంచడం జరుగుతుంద న్నారు. వీధి శివారణ చెత్త కుండి ఏర్పాటు చేయాలని వీధుల్లోని ప్రజలందరు కోరుతున్నారు. కావున పంచాయితీ అధికారులు స్పందించి విలేఖర్ల కాలనీకి పోవు దారి చివరన చెత్త కుండిని ఏర్పాటు చేస్తే అందరం చెత్తను ఆ కుండిలో వేస్తామని తెలిపారు.



రాచానపల్లిలో చెత్తను శుభ్రం చేస్తున్న కార్మికులు

### ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ - ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, నవంబర్ 27 ప్రభాతవార్త

డిసెంబర్ 1వ తేది ఆదివారం సెలవు కావడంతో ఈ నెల 30న ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీ పక డ్బంధీగా జరిగేందుకు అన్ని విధాలా చర్యలు చేపట్టామని బుధవారం పత్రి కలకు విడుదల చేసిన ప్రకటనలో ఎంపిడిఓ తేజోష్ణ తెలియజేశారు. పెన్షన్ పంపిణీ రోజు సెలవు కాగా పెన్షన్ మీదనే ఆధారపడ్డ లబ్దిదా రులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఒక రోజు ముందుగా పెన్షన్ పంపిణీ చేపడుతుందన్నారు. అందువల్ల లబ్దిదారులంతా శనివారం అందు బాటులో ఉండాలని సచివాలయ ఉద్యోగులు పెన్షన్‌పంపిణీ చేస్తారని సాంకే తిక సమస్య ఉత్పన్నమైతే లబ్దిదారులు ఆందోళన చెందవద్దని తిరిగి సోమ వారం పెన్షన్‌పంపిణీ చేయటం జరుగుతుందని ఆమె వెల్లడించారు.



ఎంపిడిఓ తేజోష్ణ

### యాజమాన్య పద్ధతులుపాటిస్తే అరటిలో అధిక దిగుబడులు సాదించవచ్చ - ఉద్యానశాఖ అధికారి శైలజ

బుక్కరాయసముద్రం,
నవంబర్ 27 ప్రభాతవార్త

అరటి పంటలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అదిక దిగుబ డులు సాదించవచ్చనని ఉద్యానశాఖ అదికారి శైలజ అన్నారు. బుదవారం బుక్కరా యసముద్రం మండల పరిది లోని నీలారెడ్డిపల్లి, బోడిగానిదొడ్డి గ్రామాల్లో అరటి పంట సాగులో అదిక దిగుబడు లు, తెగుళ్ళ నివారణ పై శిక్షణాకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగ కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి,ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ త్రికాల, మాధవి హాజరయ్యారు.ఈ సందర్భంగ రైతులకు పంటసాగు పై పలుసూచనలు ఇవ్వడం జరిగింది. అరటి పంటసాగులో అదిక దిగుబడుల కొరకు మేలైన యాజమాన్యం,అరటి, రకాలు మొక్కల పెంపకం ఎరువుల యాజమాన్యం పోషక లోపాలు సవరణ తెగుల నివారణ వంటి విషయాల పై రైతులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్ఐ ప్రతినిధులు సురేష్, రైతుసేవ సిబ్బంది నరేంద్ర,జగన్ తదితిరులు పాల్గొన్నారు.



మాట్లడుతున్న ఉద్యానశాఖ అదికారి శైలజ

### సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలి



మాట్లా డుతున్న ఎంపీడిఓ

ఓడిచెరువు, నవంబర్ 27, ప్రభాతవార్త : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అనర్హులకు కాకుండా అరుపులైన వారికి అందెల చర్యలు తీసుకోవాలని సర్పంచ్ జగన్మోహన్ చౌదరి అధికారులను కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ పర్వీన్ భాను అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై సభలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అనర్హులకు ఇవ్వడం అవినీతిని ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు. ఇటీవల గోకులం షెడ్లు రైతులకు కాకుండా ఇతరులను ఎంపిక చేసేందుకు రంగం సిద్ధం చేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అర్హులకు ఎంపిక చేయాలని సూచించారు. సమావేశంలో తాసిల్దార్ అనంత ఆచారి, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్ష పర్యవేక్షకులు బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్,
నవంబర్ 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం పర్యవేక్షకులు ఇక్బాల్ మహ్మద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న పర్యవేక్షకులు ప్రదీప్‌కుమార్ కడప జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అక్కడ పనిచేస్తున్న పర్యవేక్షకులు ఇక్బాల్ అహ్మద్‌ను అనంతపురం సమగ్ర శిక్ష కార్యాలయం పర్యవేక్షకులుగా నియమిస్తూ ఆర్జెడి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఇక్బాల్ మహ్మద్

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలన్నింటినీ తక్షణమే రద్దు చేయండి

అనంతపురం క్లాక్ టవర్. నవంబర్ 27,ప్రభుతావార్త :

సిపిఎం డిమాండ్ వేలకోట్ల రూపాయల లంచాలు మెక్కి, సెకీ ద్వారా అదాని కంపెనీ ఆంధ్ర ప్రజలపై వేల కోట్ల విద్యుత్ భారాలను వేసిందని సిపిఎం జిల్లా కమిటీ విమర్శించింది. గతంలో వైసీపీ ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయకుండా కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం రాష్ట్ర ప్రభుత్వ అసలు ?నెజాన్ని ?బెటపెడుతున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ విమర్శించారు. అధ్యయనమంటూ కాలయాపన చేసి ఇంత పెద్ద కుంభకోణాన్ని మరుగుపర్చాలని చూస్తున్నట్లు వుందన్నారు. గత ప్రభుత్వ అవినీతిపై రంకెలు వేస్తూ ఇప్పుడు అదానికి తల వంచడం ఏమిటని ఆయన ప్రశ్నించారు అదాని గ్రూపు సంస్థలు 1,750 కోట్లు లంచాలు ఇచ్చి సెకీ నుండి యూనిట్ 2.49 పైసల చొప్పున కొనుగోలు చేయాలని గతరాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుందని అమెరికా న్యాయస్థానంలో కేసు నమ్మోదె ననేపథ్యంలో ప్రభుత్వం వెంటనే వాటిని రద్దు చేయాలి. అలా చేయకుండా ఆ ఒప్పందాలపై టిడిపి కూటమి సర్కారు పునరాలోచన చేస్తున్నట్టు, రాజస్థాన్లో ఉత్పత్తి చేసిన కరెంటు బదులు ఆంధ్రప్రదేశ్‌లో అదాని ప్లాంట్ ఏర్పాటు చేస్తే అంతర్రాష్ట్ర రవాణాచార్జి తగ్గిపోతుంది కనుక చౌకగా కరెంటు వస్తుందని ప్రజల్ని నమ్మించడానికి పత్రికల్లో కట్టుక థలు రాయిస్తున్నారు. అనంతపురం జిల్లాలో వేల ఎకరాల భూమిని ఆదాని కంపెనీకి అప్పగించేందుకు ఇప్పటికి ప్రయ త్నాలు జరుగుతున్నాయని తెలిపారు.. సెకీ ఒప్పందాల రద్దుపై కేంద్ర ప్రభుత్వం నిర్ణ యం తీసుకో వాలని కోరుతున్న ట్లు కూడా లీకులు వచ్చాయి. అవి ఏపీ సాధ్యం కాక పోతే రేటు తగ్గించి విద్యుత్ ఇవ్వండ ంటూ అదానీ కంపెనీలనే రాష్ట్ర ప్రభుత్వం కోరు తుందని ఒక మంత్రి చెప్పడం సిగ్గుచేటు. ఇవన్నీ ప్రజలను మభ్యపుచ్చి గందరగోళానికి గురి చేసేవే. రాష్ట ప్రభుత్వం దాగుడుమూ తలు మాని తక్షణం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నిటిని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.



రాంభూపాల్

## దేశ భవిష్యత్తు రూపొందబడే విద్యా రంగం ప్రక్షాలనకు శ్రీకారం చుట్టాలి
### - ధర్మాసనం చెప్పిన విధంగా ఉపాధ్యాయ సేవా నిబంధనలు రూపకల్పన జరగాలి - జిల్లా పరిసత్ ఉపాధ్యాయులకు ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలి - మేనేజ్‌మెంట్ల వారి పదోన్నతి కల్పించాలి - నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ విజ్ఞప్తి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

.రెవెన్యూ భవనంలో దేశ భవిష్యత్తు రూపొందబడే విద్యా రంగం ప్రక్షాలనకు శ్రీకారం చుట్టి ధర్మాసనం చెప్పిన విధంగా ఉపాధ్యాయ సేవా నిబంధనలు రూపకల్పన చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, ఉపాధ్యాయులు బి.నాగేంద్ర, జిల్లా సహాధ్యక్షులు ఎస్.వెంకరమణ, జిల్లా బి.రాఘవేంద్ర ఉపాధ్యాయులు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు. దేశ భవిష్యత్తును రూపకల్పన చేసే ఉపాధ్యాయులు శాశ్వత సేవా నిబంధనలు లేక కొట్టుమిట్టాడుతున్నారని వివరించారు. మానసిక వేదనకు గురవుతున్నారని విశదీకరించారు. అన్ని విభాగాల్లో క్రింది స్థాయి నుంచి పై స్థాయి దాకా పదోన్నతులు పొందే సౌలభ్యం ఉందని సోదాహరిస్తూ ఉపాధ్యాయులకు పూర్తిస్థాయి సేవా నిబంధనలు లేకపోవడంతో క్యాడర్‌లో నియామకం పొందిన ఉపాధ్యాయులు అదే క్యాడర్‌లో పదవి వరమణ పొందటం జరుగుతోందన్నారు.

గత 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు మానసిక వేదనకు గురవుతున్నారంటూ ఇదే సందర్భంలో గత 25 సంవత్సరాలుగా విద్యా రంగంలో బోధనేతర వ్యక్తులు చొరబడి ఉపాధ్యాయులు పొందాల్సిన పదోన్నతులన్నీ పొందుతూ.. మనోవిజా ్ఞన శాస్త్రం చదవని బోధనేతర వ్యక్తు లు డివిజన్/జిల్లా/ప్రాంతీయ విద్యా పర్యవేక్షకులుగా మారి కొఠారి కమిషన్, ముదిలియార్ కమిషన్ సిఫార్సులు, విద్యా హక్కు చట్టం అమలు చేయక విద్యా రంగాన్ని నిర్వీర్యం చేశారని విశ్లేషించారు. ప్రైవేట్ విద్యకు గేట్లుతెరిచారన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పదోన్నతులు కల్పించాలని ధర్మాసనం చెప్పిన విధంగా ఉపాధ్యాయ సేవా నిబంధనలు రూపొందించాలని కోరారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ కనుచూపు మేరలో వచ్చే అవకాశం లేదు. కావున యాజమాన్యం వారి ఉపాధ్యాయ సేవా నిబంధనలు రూపొందించాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఇతర విభాగాల మాదిరి ఉపాధ్యాయులకు క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు నిచ్చనమెట్ల పద్దతిలో పదోన్నతి చానల్‌ని రూపొందించాలన్నారు. యాజమాన్యం వారి పదోన్నతులు కల్పించాలి. విద్యా రంగంలోని మండల/డివిజన్/జిల్లా/ప్రాతీయ సంయుక్త సంచాలకుల వరకు మనోవిశ్లేషణ సిద్దాంతము తెలిసిన క్షేత్రస్థాయిలో బోధనా అనుభవం కలిగినటువంటి వారికి మాత్రమే పదోన్నతి కల్పించాలని పేర్కొంటూ.. విద్యా రంగంలో పథకాలు అమలు చేయు సమగ్ర శిక్ష పర్యవేక్షకులుగా (ఎపిసి) తదితర పోస్టులలో బోధనా అనుభవం కలిగిన వారికి మాత్రమే పదోన్నతి ద్వారా అనుమతించాలని చెప్పారు. పిఇఓ (పరిషత్ ఎ ద్యుకేషన్ అఫీసర్) పోస్టులు పునరుద్ధరించాలి. ఎంపిఇఓ (మండల పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్), జెడ్‌పిడిఇఓ (జిల్లా పరిషత్ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టు)లను సృష్టించి వాటిని జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల పదోన్నతి ద్వారానే భర్తీ చేయాలన్నారు. జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మండల/డివిజన్/జిల్లా పరిపాలన, పర్యవేక్షణ పోస్టులలో జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల నుంచి మాత్రమే పదోన్నతి ద్వారా భర్తీ చేయాలి, అర్బన్ పోస్టులను ప్రభుత్వ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాల న్నారు. +2 పాఠశాలలను జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా మార్చా లని సూచించారు. బోధనేతర వ్యక్తులను ఉపాధ్యాయులపై, విద్యారంగా పథకాల అమలు పరిపాలనాధి . కారులుగా/పర్యవేక్షకులుగా నియమించరాదని పేర్కొన్నారు. జిల్లాకు ఒక జిల్లా పరిషత్ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తూ అందులో లెక్చరర్లుగా అర్హత కలిగిన జిల్లా పరిషత్ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తూ అందులో లెక్చరర్లుగా అర్హత కలిగిన జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలని విన్నవించారు. ప్రస్తుతం విద్యా రంగంలో ఆంగ్లం ప్రాధాన్యత పెరిగిన నేపథ్యంలో త్రపి జిల్లాలోనూ జిల్లా పరిషత్ హెచ్ఎస్ఇఎల్ టిసి కేంద్రాన్ని ప్రారంభించి, పునరుద్దరించి అర్హత కలిగిన జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు హెచ్ఎస్ఇఎల్‌టిసి లెక్చరర్లుగా పదోన్నతి కలి ్పంచాలని విజ్ఞప్తి చేశారు. విద్యా రంగంలో మనోవిజ్ఞాన శాస్త్రం ఏ మాత్రం తెలియని బోధనేతరుల పర్యవేక్షణ, పరిపాలనా అధికారం, జోక్యంను నివారించి దేశ భవిష్యత్తు రూపందబడే విద్యా రంగం ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి, విద్యా రంగాభివృద్దికి తోడ్పాడాలని విజ్ఞప్తి చేశారు.

### బాలసదనంలో బాల్య వివాహాలపై అవగాహన శిబిరం

అనంతపురం ఓల్డ్ టౌన్, నవంబర్ 27 : ప్రభాతవా ర్తఅనంతపురం బాలసదనం పిల్లలు జిల్లా బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చిల్డ్రన్ హోమ్ సూపరిండెంట్ నేతాజీ గృహహింస విభాగము శిశు గృహ భాగాల వారందరూ కలిసి బాల్య వివాహ నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించి పిల్లలతోటి క్యాండిల్ ర్యాలీని బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నోడల్ ఆఫీసర్ వనజాక్షి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి, సంధ్యారాణి, సిడిపిఓ భారతి, చిల్డ్రన్ హోమ్ సూపరిండెంట్ నేతాజీ, శిశు గృహం మేనేజర్ దీప్తి, సోషల్ వర్కర్ వసంత, వెంకట్ కుమార్, సంధ్య, గృహహింస విభాగం నుంచి ఉమాదేవి, అడ్వకేట్ నర్మదా, గీత మరియు చైల్డ్ లైన్ సిబ్బంది సుహాసిని, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహాత్మా జ్యోతిరావు వర్ధంతి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

ఏపి ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు మహాత్మాజ్యోతిరావుపూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉన్న జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలంకరణ కార్యక్రమం నిర్వహి స్తున్నామని, కావున జిల్లాలోని ప్రజానీక మందులు తప్పక విచ్చేసి జయప్ర దం చేయాలని బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు. తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ శంకర్

అనంతపురం,
నవంబర్ 27 ప్రభాతవార్త:

తూకాల్లో మోసాలకు పాల్పడిన వరి ధాన్యం కొనుగోలులో రైతులకు మోసాలకు పాల్పడిన వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని గుంతకల్లు తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ శంకర్ పేర్కొన్నారు. బుధవారం కణేకల్లు మండల పరిధిలోని వివిధ షాపులను తనిఖీ చేసి త్రాసులకు ముద్రలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అలాగే చికెన్, మటన్, చేపలు, పండ్లు కూరగాయలు అమ్మే వారి యొక్క త్రాసులను తనిఖీ చేశారు. కొన్ని త్రాసులకు ముద్రలు వేయడం జరిగిందన్నారు. పలు కిరాణా దుకాణాల నందు త్రాసులకు తనిఖీ చేసి సరైన తూకంలో దుకాణదారులు వినియోగ దారులకు సరుకులు అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. ప్రతి దుకాణాదారుడు తమ త్రాసులకు తప్పని సరిగా ముద్రలు వేయించుకోవాలని లేని ఎడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గుంతకల్లు ఇన్స్పెక్టర్ లీగల్ అండ్ మెట్రాలజీ శంకర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ధాన్యం సీజన్ ప్రారంభం కావడంతో ంరైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తూకాల్లో మోసాలకు పాల్పడితే ఎట్టివారైనా వదిలేది లేదని ఆయన హెచ్చరించారు.



తూకాలను పరిశీలిస్తున్న ఇన్స్పెక్టర్ శంకర్.

## యువతరం ఓట్లు ప్రగతికి మెట్టు.
### ఓటర్ల పై అవగాహన సదస్సు.

నల్లచెరువు, నవంబర్ 27 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల కేంద్రంలోని బుధవారం తహాసీల్దార్ రవికుమార్ తోటి సిబ్బంది కస్తూర్బా గాంధీ స్కూల్ విద్యా ర్థుల చేత జడ్పిహెచ్ స్కూల్ విద్యార్థుల చే ఓటర్ల పై పుర వీధుల గుండా ఓటు హక్కుపై నినాదాలు పలుకుతూ అవగాహన ర్యాలీని నిర్వహించి స్థానిక బస్టాండ్ కూడలి నందు మానవహారం పాటించి నినాదాలు చేశారు. ఈ సందర్భం గా తహాసీల్దార్ రవికుమార్ మాట్లా డుతూ ఓటు వజ్రాయుధం 18సంవత్సరాలు నిండిన యువ తీ యువకులకు ఓటు నమోదు చేసుకోవాలని భారత దేశంలో స్వతంత్రం వచ్చి దాదాపు 70సంవత్సరాల నిండిన కూడా ఓటు హక్కుని వజ్ర ఆయుధం లాంటిదని కులమత బేధాలు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని, సమగ్ర పరిపాలన చేసే వ్యక్తిని ఎన్నుకొని ఓటు వేయాలని, 18సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటును నమోదు చేసుకోవాలని యువతరం ఓట్లు ప్రగతికి మెట్టు అని ఓటర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శాంతమ్మ, ఎంఈఓ తిరుపాల్‌నాయక్, జడ్పిహెచ్ స్కూల్ ఉపాధ్యాయులు, కస్తూరిబా గాంధీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




ఓటర్లపై మాట్లాడుతున్న తహాసీల్దార్ రవికుమార్.



ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోండి విద్యార్థులచే మనావహారం పాటిస్తున్న మండల అధికారులు.

## ఉపాధి కూలీలను పెంచండి



సమావేశంలో మాట్లాడుతున్న శైలజ

కూడేరు, నవంబర్ 27 ప్రభాతవార్త

హౌసింగ్, ప్రాజెక్టు డైరెక్టర్ అనంతపురం శైలజ బుధవారం కూడేరు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శిలతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఇందులో ఎన్ఆర్ఈజిఎస్‌లో బేస్‌మెంట్‌కు 50 రోజుల పని దినాలు దాని మొత్తం 15000 అదే విధంగా 40 రోజులు దాని మొత్తం 12000 ఎవరెవరు లబ్దిదారులకు చెల్లించారు. ఇంకా ఎంతమంది లబ్దిదారులకు చెల్లించవలసిన వివరాలను సచివాలయాల వారిగా సమీక్షించారు. ఇంజినీరి ంగ్ అసిస్టెంట్లను హౌసింగ్ విషయమై స్టేజి వారిగా బేస్‌మెంట్ లెవల్, లింటల్ లెవెల్ కంప్లీట్ స్టేజ్ వారిగా రివ్యూ చేయడం జరిగింది. మండల మునకు మంజూరు కాబడిన 1276 ఇళ్లలో 958 ఇండ్లు మాత్రమే పూర్తి కావలసినవి, మిగిలిన ఇళ్లు ఏఏ స్టేజీల్లో ఉ న్నాయో అదే విధంగా చెప్పాలని లేబర్ కూడా చాలా తక్కువ వస్తుందని ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నీకల్ అసిస్టెం ట్లతో రివ్యూ చేయడం జరిగింది, లేబర్‌ని పెంచవలసిందిగా ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ అండ్ డిఈ హనుమంతప్ప, ఎంపిడిఓ పి.కుళ్లాయిస్వామి, ఏపిఓ తులసి ప్రసాద్, ఉపాధిహామీ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

### జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

తనకల్లు,
నవంబర్ 27 ప్రభాతవార్త:

తనకల్లు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచించిన విధంగా పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో మండల బీసీ నాయకుడు మల్లికార్జున ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు జోరుగా కొనసాగింది. కదిరి నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని ఆయన తెలిపారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని మాజీ ఎంపిపి దేశాయి వెంకటరమణారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులకు సభ్యత్వాన్ని పునరుద్దరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వంద రూాపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఐదు లక్షల నగదు సహాయాన్ని అందిస్తుందని, పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త సభ్యత్వాన్ని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ మహబూబ్‌బాషా, వార్డు మెంబర్ తీరుపల్లి దామోదర్, ఉపాధ్యక్షుడు చిన్నకుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు చేస్తున్న మండల బీసీ నాయకుడు మల్లికార్జున

## కెఎస్ఆర్ బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక తనిఖీలు

### - పాఠశాలలో రికార్డులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో కెఎస్ఆర్ బాలికల పాఠశాలలను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన బుధవారం మధ్యాహ్నం ఆర్టిసి రీజినల్ చైర్మన్ పూల నాగరాజు,జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్‌తో కలిసి ఆయన పాఠశాలను తనిఖీ చేశారు. ఎమ్మెల్యే రావడంతో ఉపాధ్యాయులంతా అప్రమత్తమయ్యారు. పాఠశాలలో రికార్డు లన్నీ పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు. గత ప్రభుత్వంలో మాదిరి కాకుండా ఉపాధ్యాయులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో విద్యా సంస్థలు సరికొత్త సంస్కరణలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు తరగతుల గదుల్లోకి వెళ్లి అక్కడ వారితో కాసేపు ముచ్చటించారు. సాయంత్ర వేళల్లో ప్రత్యేక తరగతులు ఉన్న సమయంలో విద్యార్థులకు స్నాక్స్ తన సొంత ఖర్చులతో అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



టీచర్లకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే

## బిసి వర్గానికి చెందిన పూల నాగరాజును సిఎం గుర్తించి ఆర్టిసి రాజయలసీమ చైర్మన్‌గా కీలక పదవి ఇచ్చారు

### - నాగరాజుకు ఆర్టిసి రీజనల్ చైర్మన్ పదవి రావడం నాకు చాలా సంతోషంగా ఉంది - పూల నాగరాజును సన్మానించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి - ఆర్టిసిని అభివృద్ధి పథంలో నడిపిస్తారనే నమ్మకం మాకు ఉంది

అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

బీసీ వాల్మీకి కులానికి చెందిన పూల నాగరాజుకు పార్టీ అధిష్టానం గుర్తించి ఆర్టిసి రీజనల్ చైర్మన్‌పదవిని అప్పగించిందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ నాగరాజుకు ఈ సంధ్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టిసి రీజనల్ చైర్మన్ పూల నాగరాజు తెలుగుదేశం పార్టీకి ఎంతో చిత్తశుద్ధితో పని చేసినందుకు తెలుగు దేశం పార్టీ అధిష్టానం గుర్తించి ఈ కీలక పదవిలో నియమించినట్లు మాజీ మంత్రి తెలిపారు. అనంతపురం శివారు ప్రాంతంలోని శ్రీకృష్ణ దేవరాయ వ్యవసాయ కళాశాలలో ఆర్టిసి రీజనల్ చైర్మన్‌గా ఎన్నికైన పూల నాగరాజు బుధవారం అనంతపురం శివారు ప్రాంతంలోని శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ యూనివర్సిటీలో ఉన్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భ ంగా పూల నాగరాజును మాజీ మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భ ంగా పల్లె మాట్లాడుతూ.. పూల నాగరాజు ఒక సామాన్య కార్యకర్త దగ్గర నుంచి పార్టీ లో కష్టపడి ఈ స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. సామాన్య కార్యకర్త నుంచి గుమ్మగట్ట జడ్పిటిసి, ఉమ్మడి జిల్లా జడ్పి చైర్మన్‌గా అత్యు త్తమ సేవలు అందించారన్నా రు. ఈ కార్యక్రమంలో అనంతపురం డిప్యూటీ మాజీ మేయర్ గంపన్న, ఓడి చెరువు మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్‌రెడ్డి, టిడిపి నాయకులు రఘురాంరెడ్డి, శివశంకర్‌రెడ్డి, ముద్దుపాటి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టిసి రీజనల్ చైర్మన్ నాగరాజును సన్మానిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

## జగన్‌పై కక్షతో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయవద్దు - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 27 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై కక్షతో చంద్రబాబు నాయుడు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శి ంచారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఐదేళ్ల వైసీపీ పాలనలో మాట్లాడుతూ.. నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక విప్లవాత్మక మార్పులను విద్యా వ్యవస్థలో తీసుకొచ్చారన్నారు. అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన తోపాటు నాడునేడు కార్యక్రమం విద్యార్థులకు విద్యా కానుక ద్వారా పుస్తకాల నుంచి బూట్లు వంటివి అందించడంతోపాటు మధ్యాహ్న భోజనంలో రోజుకొక మెనూను అందించి విప్లవాత్మక మార్పులకు విద్యా విధానంలో తీసుకొచ్చిన ఘనతను సాధించారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రూ.73వేల కోట్లను విద్యా వ్యవస్థ కోసం ఖర్చు చేశారన్నారు. అయితే గత ఎన్నికల సమయంలో వీటన్నింటికీ మించిన మార్పులను తీసుకొస్తామని ప్రజలకు మామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలలో కాలంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. విద్యా వ్యవస్థలో ఇచ్చిన హామీలకు తగ్గ రీతిలో బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు. విద్యార్థులకు ఫీజురీయెంబర్స్ మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అవమానాలను ఎదుర్కొంటూ తల్లిదండ్రుల ను బాధపెట్టలేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వైసీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రెస్ మీట్ ద్వారాచంద్రబాబు ప్రభుత్వ ంలో విద్యా వ్యవస్థలోని లోపాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తే నారాలోకేష్ ఎదురు దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అయితే జిల్లా కలెక్టర్లు హాల్‌టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కళాశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టంగా ప్రకటనలు చేయడం వాస్తవ పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. మరోవైపు హాస్టల్ విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని నిరుద్యోగులు నిరు ద్యోగ బృతితోపాటు నోటిఫికేషన్ ఇవా ్వలని రోడ్లు ఎక్కుతుండటం, ఆరు నెలల కూటమి పాలనలో ఉన్న వ్యతిరే కతకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచించారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

### - నగర మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 27 ప్రభాతవార్త

నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పాలక వర్గం అధిక ప్రాధాన్యత ఇస్తోందని నగర పాలక సంస్థ మేయర్ మహమ్మద్‌వసీం పేర్కొన్నారు. నగరంలోని 13వ డివిజన్ పరిధిలో 38 లక్షల వ్యయంతో చేపడుతున్న ప్రొటక్షన్ వాల్ నిర్మాణానికి మేయర్ మహమ్మద్‌వసీం, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, కమీషనర్ నాగరాజులతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగ మేయర్ వసీం మాట్లాడుతూ 13వ డివిజన్ పరిధిలోని ఉమానగర్‌లో వర్షాలు వస్తే కొన్ని ఇళ్లలోకి వర్షం నీరు వెళ్లే పరిస్థితి వుండేదన్నారు. సమస్య పరిష్కారానికి గతంలో అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆర్డీటి సంస్థ సహకారంతో బ్రిడ్జి నిర్మాణం తొలుత పూర్తి చేశామని నగర పాలక సంస్థ నిధులతో ప్రొటక్షన్ వాల్ నిర్మాణానికి నేడు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. ఇదే ప్రాంతంలో గతంలో ఎన్‌క్యాప్ నిధులు 1,95 కోట్లతో సూర్యనగర్ నుండి త్రివేణి సర్కిల్ వరకు రోడ్డు వెడల్పుతో పాటు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. దశల వారిగా నగరంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్లు సైఫుల్లాబేగ్, బాలాంజినే యులు, కమల్‌భూషణ్, హసీనాబేగం, వైసిపి నాయకులు బండి శ్రీకాంత్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న దృశ్యం

## హౌసింగ్ లో అక్రమాలకు తావులేదు

### అవినీతి, అక్రమాలకు తెరలేపితే స్వపక్షమైన ప్రతిపక్షమైన కటకటాల పాలే ఇమామ్లకు, మోజనులకు పూజారులకు పాస్టర్లకు సైతం పక్కా గృహాలు మంజూరు చేస్తాం - మీడియా సమావేశంలో స్పష్టం చేసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి: నవంబర్, 27 ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ పక్క గృహాల మంజూరులో అర్హులైన లబ్ధిదారులకు కచ్చితంగా న్యాయం చేస్తామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక కందికుంట నివాసంలో బుధవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే హైకోర్టు బెంచ్ ఏర్పాటు, టైటిల్ లీడ్ యాక్ట్ రద్దు, పింఛన్ల పెంపు, దీపం పథకం, వంటి పథకాలను అర్హులైన లబ్ధిదారులకు దరిచేరేలా కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం కదిరి నియోజకవర్గం లో అర్హులైన నిరుపేదలకు పక్కా ఇల్లు, ప్రభుత్వ ఇంటి నివేశ స్థలాలను కదిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో లబ్ధిదారులకు మంజూరు చేయడానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ నేపథ్యంలోనే మండల స్థాయి నాయకులు, బూత్ కన్వీనర్లు, సర్పంచులు, తదితర నాయకులందరూ కలిసికట్టుగా ప్రతి గ్రామ పంచాయతీలోనూ, వార్డులలోను అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు, గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరిట ఎక్కడ చూసినా నిరుపేదల ఇల్లు, స్థలాలను కబ్జా చేసి అందిన కాడికి దండుకున్న ఘనత ఆ పార్టీకి దక్కిందన్నారు. ప్రస్తుతం చాలామంది నిరుపేదలు ఇల్లు లేక, స్థలాలు లేక అష్ట కష్టాలు పడుతున్నారన్న సంగతి తన దృష్టికి వచ్చిందని అందుకే ఎక్కడ కూడా కూటమి నాయకులైన, ప్రతిపక్ష నాయకులైన, అధికారులైన హౌసింగ్ లోను, ఇతర ప్రభుత్వ పథకాలలోనూ అవినీతి అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా అట్టివారిని గుర్తించి వారిపై రెవెన్యూ రికవరీ చట్టం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుదామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ ప్రాంతాల్లోనూ ఉన్న ఇమాములకు మోజనులకు, పూజారులకు, పాస్టర్లకు అర్హులైన వారికి ఇంటి స్థలాలతో పాటు పక్కా గృహాలను కూడా మంజూరు చేస్తామన్నారు. అలాగే ఎన్టీఆర్ పక్కా గృహాల కాలనీలలో రోడ్డు సౌకర్యాలు, మంచినీటి సౌకర్యాలు కల్పించడానికి బోర్లు సైతం వేసి పైపులైన్లు కూడా ఏర్పాటు చేసి కుళాయిలను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా కందికుంట వెల్లడించారు



సమావేశం మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

## కదిరిలో ఏడిజె కోర్టు ఏర్పాటు చేయిస్తాం

### శాసనసభలో ప్రస్తావనకు ఎమ్మెల్యేను సన్మానించిన న్యాయవాధులు

కదిరి, నవంబర్ 27 ప్రభాతవార్త

మాకు మనసులో ఉంది ఏడిజే కోర్టు కదిరి ప్రజలకు అవసరం ఉంది, తప్పనిసరిగా కదిరిలో ఏర్పాటు చేయిస్తాం.. అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మరోసారి హామీ ఇచ్చారు. కదిరి కేంద్రంగా ఏడిజే కోర్టు ఆవశ్యకతను ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించినందుకు కృతజ్ఞతగా న్యాయవాధులు ఎమ్మెల్యేను దుశ్శాలువతో సన్మానించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో న్యాయవాధులు కోహినూర్ రవూఫ్, ఎ.కృష్ణమూర్తి, పి.శ్రీనివాసులు, అంబాటి శివ ప్రసాద్, రెడ్డెప్ప, హనుమంతు, నరసింహులు, సన్మానించారు. కొన్నేళ్లుగా ఏడిజే కోర్టు అంశంపై న్యాయవాధులు ఆందోళనలు, విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ చలనం లేదని న్యాయవాధులు అన్నారు.

## విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కోనా శశిధర్‌కు పలమొక్క అందచేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 27 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని పంంల్‌రోడ్డు వద్ద వున్న ఆర్డీటి అతిది గృహంలో బుధవారం సాయంత్రం జిల్లా పర్యట నకు విచ్చేసిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోనా శశిధర్‌కు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పూలమొక్క అంద చేసి స్వాగతం పలికారు.



## టీచర్ అటెండెన్స్‌ను ప్రతి రోజు పర్యవేక్షించండి

### అపార్ అప్డేషన్‌లో జిల్లా రోల్ మోడల్‌గా నిలవాలి - విద్యాశాఖ అధికారులకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

అపార్ అప్డేషన్‌లో జిల్లా రోల్ మోడల్‌గా నిలవాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో అపార్, ఇతర అంశాలపై ఎంఈవోలు, ఇతర విద్యాశాఖ అధికా రులతో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ...అపార్‌తో పాటు విద్యాశాఖకు సంబంధించిన అన్ని అంశాలలోనూ జిల్లా ముందుండాలని ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో విద్యాశాఖ అధికారులతో ఉన్న సమస్యలను తెలుసుకుని ఒక స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఓపి)ని తయారు చేయాలని సూచించారు. జిల్లాలో అపార్‌కి సంబంధించి చాలా విస్తృతంగా పరిశీలించి అనేక రకాల వినూత్న పద్ధతుల్లో ఈ సమస్యను పరిష్కరించేం దుకు సలహాలు, సూచనలు అందజేశారు. టీచర్ అటెండెన్స్‌కు సంబంధించి అనంతపురం మండలంలో ఎందుకు వెనుకబడి ఉన్నారని ఎంఈవోను ప్రశ్నించగా...రెసిడెన్సియల్ స్కూల్ టీచర్లు సమ్మె కారణంగా, నాన్ టీచింగ్ స్టాఫ్, బ్లైండ్ టీచర్స్ కారణంగా కొంత తగ్గిందని సమాధానం ఇచ్చారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి టీచర్స్ అటెండెన్స్ మెరుగుపడే విధంగా చూడాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని పని చేయాలని ఎంఈవోలను ఆదేశించారు. అదే విధంగా రాయదుర్గం, గుమ్మగట్ట మండలాలు కూడా టీచర్ అటెండెన్స్‌లో వెనుకబడి ఉన్నారని ఎంఈవో నాగమణి, వెంకట రామయ్యను ప్రశ్నించారు. టీచర్ అటెండెన్స్ మెరుగుపడేందుకు ప్రతిరోజు పర్యవేక్షించాలని డీఈవోను ఆదేశించారు. ఎఫ్ఏ-1 మార్కుల ఎంట్రీని త్వరితగతిన పూర్తి చేయాలని, అదే విధంగా ఎఫ్ఏ-2 మార్కుల ఎంట్రీని ఎక్కువగా పెండింగ్ ఉందని, దీనిని కూడా పూర్తి చేసే విధంగా చూడాలని ఎంఈవోలను ఆదేశించారు. ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి బాపట్లలో పాఠశాలకు వెళ్లడం జరిగిందని, ఆ ప్రాంతానికి జిల్లా మంత్రులు ఎవరు రాకూడదని, ఎందువలనంటే మంత్రులు, ఎమ్మెల్యేలు, సర్పంచులు, వార్డు మెంబర్లు ఇలా ప్రజా ప్రతిని ధులను ప్రతి ఒక్కరూ వారికి వారి నియోజకవర్గం, మండలాలు, గ్రామా లలోని పాఠశాలలను పర్యవేక్షించే విధంగా చూడాలని, మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో ఫ్లెక్సీలు, స్వాగ తం బ్యానర్లు ఉంచరాదని, ఆర్భాటాలకు పోకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌ను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. అనంతపురం జిల్లాలో 2417 పాఠశాలల్లో జరిగే పేరెంట్స్ ,టీచర్స్ మీటింగ్‌లో స్థానికంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులను ఒకరు ఉండే విధంగా గూగుల్ షీట్‌లో వారి పేరు, ఫోన్ నెంబర్ నమోదు చేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ శామ్యూల్, డీఈవో ప్రసాద్ బాబు, సమగ్రశిక్ష ఏపీసీ నాగరాజు, ఆర్ఐవో వెంకటరమణ నాయక్, ఏసి గోవిందనాయక్, ఈఈ శంకరయ్య, ఏపీఈడ బ్ల్యూఐడీసీ డీఈ రమణారెడ్డి, ఎంఈవో-1, 2లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్, పక్కన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



సమావేశానికి హాజరైన విద్యాశాఖ అధికారులు

## సీఎం పర్యటనా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్

రాయదుర్గం(బొమ్మనహాళ్), నవంబర్ 27 ప్రభాతవార్త:

ఈ నెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామానికి వస్తున్న సందర్భంగా బుధవారం ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్లు ఏర్పాట్లను పరిశీలించారు. నేమకల్లు గ్రామంలోని హెలీప్యాడ్ దిగే స్థలాన్ని మరియు వాహనాల పార్కింగ్ ఫెన్సింగ్ వంటి అంశాలపై ఆయా శాఖల అధికారులకు సూచనలు అందజేశారు. ముఖ్యమంత్రి గ్రామంలోకి వెళ్లే దారిలో ఏర్పాట్లను క్షుణంగా పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి ఫించన్లు అందించే లబ్దిదారుల ఇళ్లవద్దకు వెళ్లి వారితో మాట్లాడారు. ముఖ్యమంత్రి ఫించన్‌దారుల ఇంటి వెళ్లి అందిస్తారని ఆయనకు ఇబ్బంది కలగకుండా ఆయా ఇళ్లలో అధికారులు ఏర్పాటులో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, డీఎస్పీ రవిబాబు, తహసీల్దార్ మునివేలు, ఎంపిడిఓ దాస్‌నాయక్, వివిధశాఖల అధికారులు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఫించన్ దారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్

## 30న ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరుకానున్న ముఖ్యమంత్రి

### - జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం నేమకల్లునపంచాయతీలో ఈ నెల 30వతేదీన నిర్వహించనున్న ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరుకానున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు తెలిపారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయా లను వెల్లడించారు. ఆకస్మికన తనిఖీలో భాగంగా ఉరవకొండ గ్రామ పంచా యతీలో స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఇంటి పన్నుల వివరాలు కంప్యూ టీకరణ పురోగతిని సమీక్షించడం జరిగిందన్నారు. నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని తెలిపామన్నారు. సచివాలయం ఉద్యోగులంతా తప్పనిసరిగా నిర్ణీత కాలంలో బయో మె ట్రిక్ హాజరు తప్పని సరిగా వేయాలని ఆదేశించారు. అలాగే ఉరవకొండ గ్రామ పంచాయతీలో కొంత మంది వార్డు సభ్యులు సర్పంచుపై అవినీతి ఆరోపణలు వచ్చాయని దీనిపై సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు

## అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్

అనంతపురం కలెక్టర్, నవంబర్ 27 ప్రభాతవార్త

ఏ.నారాణపురం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ నిధులు దాదాపు 60 లక్షలతో చేపట్టిన పనుల సిసి రోడ్లు, డ్రైనేజి పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌బాబు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లవేళలా అందుబాటులో వుంటానని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుగ్గయ్యచౌదరి, రాయల మురళి, డిష్ నాగరాజు, ఎంపిడిఒ దివాకర్, తహశీల్దార్ హరిప్రసాద్, డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ లక్ష్మినారాయణ, పంచాయతీరాజ్ ఏఇ శేషయ్య, ఇఒఆర్‌డి కె.వెంకట్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు, స్పెషల్ ఆఫీసర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## ఎంఎస్ఎంఈ సర్వే పనులు వేగవంతం చేయండి

**నమొదటిపేజి తరువాయి...** చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు నిర్ణీత గడువులోగా మంజూరు చేసే దిశగా చర్యలు చేపట్టాలని, సింగల్ డెస్క్ పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న 10 పరిశ్రమల కు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సమావేశంలో తీర్మానించారు. సింగిల్ డెస్క్ పోర్టల్‌లో,ఆర్‌డబ్ల్యూ పరిశ్రమల స్థాపన కోసం సంబంధిత విభాగాల నుండి 3994ఆమోదాలు/అనుమతుల కోసం 3994 దరఖాస్తు చేసుకోగా, 3883 ప్రతిపాదనలు సమర్థులైన అథారిటీలచే ఆమోదించబడ్డాయని, 51 తిరస్కరించబడ్డాయన్నారు. ఎస్ఎల్ఏ పరిధిలో 10 ప్రతిపాదనలు ప్రాసెస్‌లో ఉన్నాయన్నారు. డిపార్ట్‌మెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, ఎపిపిసిబిలో 10 పెండింగ్లో ఉన్నాయని, వాటిలో 4 ఆమోదించడం జరిగిందని, మూడు జోనల్ పరిధిలో ఉన్నాయని, ఒకటి ఇన్స్పెక్షన్ చేయాలని, 15 రోజుల లోపల అన్ని ప్రక్రియలు పూర్తి చేయడం జరుగుతుందని ఎన్విరాన్మెంట్ అధికారి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఒకటి డిప్యూటీ ఇన్స్పెక్టర కర్మగారాల అధికారి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి 1 పెండింగ్లో ఉన్నాయని సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. పరిశ్రమలకు సంబంధించి రాయితీల్లో ఎలాంటి పెండింగ్లో పెట్టుకోకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలని తెలిపారు. 16 యూనిట్లు ఆమోదించడం జరిగిందని, వడ్డీ రాయితీ, పెట్టుబడి రాయితీ, జీఎస్‌టి రాయితీ, పవర్ రాయితీ కల్పించి ఆమోదించడం జరిగిందన్నారు. పిఎంఇజిపి కింద నిరుద్యోగులైన యువతను ప్రోత్సహించి పరిశ్రమలు స్థాపించడానికి 20 లక్షల నుంచి 50 లక్షలు రూపాయలు వరకు కేంద్ర ప్రభుత్వం రుణ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంపై నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం రమణ కుమార్, డిపిఓ సమత, కమిషనర్ ప్రహ్లాద, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజేష్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ , కమిటీ సభ్యులు సుదర్శన్, చేనేటి అసనాపురం, డిక్కీ ప్రతినిధి వెంకటరమణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్లనాటి పశువైద్య శాల

**నమొదటిపేజి తరువాయి...** నంబుల పూలకుంట, నవంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉండే పశు వైద్య శాల నిర్మించి దాదాపు 80 సంవత్సరాలు ఉండవచ్చు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయంలో ఇది ఒకటే పురాతన భవనమని చెప్పుకోవచ్చు. ఇతర శాఖ భవనాలు ఉన్న వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించారు. కానీ ప్రభుత్వ పశువైద్య శాఖ మాత్రం మోక్షం రాలేదు. ఈ భవనము ఎక్కడ చూసినా నెర్రలు చీలడం, గోడలన్నీ నిత్యం తడిసి ఉండడం, వర్షాకాలం వస్తే పైకప్పుల నుంచి పుచ్చులు ఊడి పడడం జరుగుతుంది. దీనికి తోడు ఇరుకైన గదులు అయినా పశువైద్యులు, సిబ్బంది భయం భయం నీడలో ఇందులో నిత్యం విధులు నిర్వహిస్తున్నారు. వర్షం కురిస్తే పశువుల మందులు నిల్వ చేసిన గదులు తడిసిపోవడం కారణంగా మందులు పాడైపోతాయని సిబ్బంది పేర్కొంటున్నారు. విధి లేని పరిస్థితు ల్లో మందులకు రక్షణగా పట్టలు కప్పుతున్నామని సిబ్బంది పేర్కొం టున్నారు. వర్షాకాలం వస్తే బిక్కు బిక్కుమంటూ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రమాదం జరగక ముందే ఉన్నతాధికారులు స్పందించి పశువైద్య శాల కార్యాలయానికి మరొక భవనంలోకి మార్చాలని త్వరలో నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



మందుల స్టాక్



పెచ్చులు ఊడుతున్న పశువైద్య శాలలోని గదులు